జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP సంపుటి : 1 సంచిక: 166 బుధవారం 12 నవంబర్- 2025 పేజీలు : 4 వెల 2 /-

Published from : Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

# ఎర్రకోట పేలుళ్ల సూత్రధారులను వదిలిపెట్టం

## భూటాన్ నుంచి మోదీ హెచ్చరిక

- ఢిల్లీ ఎర్రకోట సమీపంలో కారులో భారీ పేలుడు
- భూటాన్ పర్యటన నుంచే తీవ్రంగా స్పందించిన ప్రధాని
- బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంటుందని భరోసా

ఢిల్లీ,(సందేశం టైమ్స్) ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. ఈ దారుణానికి పాల్పడిన కుట్రదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఆయన హెచ్చరించారు. నిన్న సాయంత్రం జరిగిన ఈ ఘటనలో 9 మంది మరణించగా, 20 మంది గాయపడిన విషయం తెలిసిందే.

మిగతాది 2లో



## సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును స్థాపించాల్సిన సమయం ఆసన్నమైంది: పవన్ కల్యాణ్



2 లో

అమరావతి, (సందేశం టైమ్స్) : సనాతర ధర్మ పరిరక్షణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతర ధర్మ పరిరక్షణ కోసం ఓ ప్రత్యేక బోర్డు అవసరమని పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు డిప్యూటీ సీఎం. ప్రపంచవ్యాప్తంగా హిందూ సమాజానికి, తిరుమల తిరుపతి దేవస్థానం ఒక తీర్థయాత్ర కేంద్రం కంటే ఎక్కువ అని అభివర్ణించారు.

## ఆలోచనతో రండి..

# పారిశ్రామికవేత్తలు కండి: సీఎం చంద్రబాబు పిలుపు




**కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించిన సీఎం చంద్రబాబు సీఐఐ సదస్సులో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులే టార్గెట్ గత పాలనలో పరిశ్రమలు రాష్ట్రం విడిచి పారిపోయాయన్న సీఎం**

**2026 నాటికి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ**

కనిగిరి, (సందేశం టైమ్స్) : యువత మంచి ఆలోచనలతో ముందుకు వస్తే, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే బాధ్యత తమదని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 175 నియోజకవర్గాల్లో 'ప్లగ్ అండ్ ప్లే' విధానంలో పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసి, లక్షలాది ఉద్యోగాలు సృష్టిస్తామని ఆయన ప్రకటించారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెదఈర్లపాడులో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ పార్కును మంగళవారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా మరో 17 జిల్లాల్లో రూ.873 కోట్ల వ్యయంతో 868 ఎకరాల్లో అభివృద్ధి చేసిన 49 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. వీటితో పాటు రూ.25,256 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటైన 38 మెగా పారిశ్రామిక యూనిట్లను కూడా సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం పలు జిల్లాల పారిశ్రామికవేత్తలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

మిగతాది 2లో

## కర్నూలుకు అతిపెద్ద బేవరేజెస్ ప్లాంట్..

**భారీగా ఉద్యోగాలు: మంత్రి టీజీ భరత్**



2 లో

కర్నూలు, (సందేశం టైమ్స్) : కర్నూలు జిల్లా బ్రాహ్మణపల్లిలో రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. బ్రాహ్మణపల్లిలో మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. ప్రపంచంలో రెండవ అతిపెద్ద బేవరేజెస్ ప్లాంట్ కర్నూల్ జిల్లాకు తీసుకొచ్చామన్నారు. సీఎం చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇది సాధ్యమైందని తెలిపారు.

# మంగళగిరిలో మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్

## 72వ రోజుకు చేరిన ప్రజా సమస్యల పరిష్కార

- రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు
- ప్రతి ఒక్కరి సమస్యను ఓపికగా విన్న మంత్రి లోకేశ్
- కొన్ని సమస్యలపై అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ
- అర్జీలన్నింటినీ త్వరగా పరిష్కరిస్తామని బాధితులకు హామీ



మంగళగిరి, (సందేశం టైమ్స్) : రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతోంది. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన 72వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు.

మిగతాది 2లో

## సీఎంను కలిసిన కేంద్ర బృందం..



అమరావతి (సందేశం టైమ్స్): మొంథా తుఫాను నష్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబును కేంద్ర బృందం కలిసింది. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పాసుమీ బసు నేతృత్వంలో సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రితో కేంద్ర బృందం భేటీ అయ్యింది.

2 లో

## అన్ని జిల్లాల సమాన అభివృద్ధికి కృషి: మంత్రి నారాయణ



2 లో

కాకినాడ, (సందేశం టైమ్స్) : జిల్లాలో మంత్రి నారాయణ పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా పలు పరిశ్రమల ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపన చేశారు. కాకినాడ పోర్టులో ఎమ్ఏటీ మెరైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ విస్తరణ,పెద్దాపురంలో సంతోషిమాత కారుగేటర్స్ పరిశ్రమ, తునిలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ల ఏర్పాటుకు శిలాఫలకాలు ఆవిష్కరించారు.

## ఢిల్లీ ఘటన.. అంతర్జాతీయ సరిహద్దులు మూసివేత

ఢిల్లీ (సందేశం టైమ్స్) : ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన బాంబు బ్లాస్ట్‌లో 13 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. మంగళవారం పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో బీహార్ వెంట ఉన్న అంతర్జాతీయ సరిహద్దులను అధికారులు మూసివేశారు. 72 గంటల వరకు ఈ మూసివేత కొనసాగుతుందని ఆ రాష్ట్ర డీజీపీ వినయ్ కుమార్ తెలిపారు.

## విమానాశ్రయంలో ఫ్లైట్ ట్రైనింగ్



కర్నూలు, (సందేశం టైమ్స్) కర్నూలు ఎయిర్‌పోర్ట్‌లో ఏర్పాటు చేస్తున్న ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌టిఓ)కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో మంగళవారం శంకుస్థాపన చేశారు.

మిగతాది 2లో

## నాయుడుపేటలో దేశంలోనే అతి పెద్ద పీసీబీ తయారీ యూనిట్ వస్తోంది: మంత్రి నారా లోకేశ్

**ఏపీకి మరో భారీ పెట్టుబడి**

**నాయుడుపేటలో సిర్మా ఎస్‌జీఎస్ ప్లాంట్ రూ.1,595 కోట్ల పెట్టుబడితో పీసీబీ తయారీ యూనిట్ సుమారు 2,170 మంది యువతకు నైపుణ్యంతో కూడిన ఉపాధి**

**తమ ప్రభుత్వ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వల్లే సాధ్యమైందన్న లోకేశ్ ఏపీ వేగాన్ని చూసే ఇక్కడికి వచ్చామన్న కంపెనీ ఎండీ జేఎస్ గుజ్రాల్**



2 లో

మొదటి పేజీ తరువాయి

# సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును స్థాపించాల్సిన సమయం ఆసన్నమైంది: పవన్ కల్యాణ్

తిరుపతి లడ్డూ కేవలం తీపి కాదని.. ఇది ఒక ఉమ్మడి భావోద్వేగమని ఉద్ఘాటించారు. తిరుపతి లడ్డూని అప్యాయంగా స్నేహితులు, కుటుంబ సభ్యులకు పంపిణీ చేస్తామని చెప్పుకొచ్చారు. తిరుపతి లడ్డూని ఇలా అందజేయడం వల్ల హిందువుల సమష్టి విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని ఉద్ఘాటించారు. ప్రతి సంవత్సరం దాదాపు 2.5 కోట్ల మంది భక్తులు తిరుమలను సందర్శిస్తారని నొక్కిచెప్పారు.సనాతన భావాలు, ఆచారాలు ఎగతాళి చేస్తే తనకు ఎంతో ఆవేదన కలిగిందని పేర్కొన్నారు. లౌకికతత్వం రెండు వైపులా ఉండాలని సూచించారు. హిందువుల విశ్వాసంపై రక్షణ, గౌరవంపై చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సనాతన ధర్మం అత్యంత పురాతనమైనదని ఉద్ఘాటించారు. నిరంతరం అభివృద్ధి చెందుతున్న నాగరికతలలో సనాతన ధర్మం ఒకటని అభివర్ణించారు. హిందువుల కోసం సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును స్థాపించాల్సిన సమయం ఆసన్నమైందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# ఆలోచనతో రండి..

## పారిశ్రామికవేత్తలు కండి: సీఎం చంద్రబాబు పిలుపు

పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని చంద్రబాబు అన్నారు. "ఈ రోజు 99 కంపెనీలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నాం. వీటి ద్వారా రూ.2.65 లక్షల కోట్ల పెట్టుబడులతో 2 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. జనవరి నాటికి మరో 70 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభిస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే మా లక్ష్యం" అని సీఎం వివరించారు.

టెక్నాలజీ భవిష్యత్తును శాసిస్తుందని, అందుకే అమరావతిలో జనవరికి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. సౌర విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్, బయో ఫ్యూయెల్ ప్లాంట్ల ఏర్పాటుతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, త్వరలోనే సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటు కానున్నట్లు వెల్లడించారు. ఈ నెల 14, 15 తేదీల్లో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకోనున్నామని, తద్వారా 8 లక్షల ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

గత పాలనపై తీవ్ర విమర్శలు

గత ప్రభుత్వ హయాంలో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం విడిచి పారిపోయారని, పరిశ్రమలు మూతపడ్డాయని చంద్రబాబు విమర్శించారు. "గతంలో పారిశ్రామికవేత్తలు 'ఛలోఛలో' అంటూ రాష్ట్రం నుంచి వెళ్లిపోతే, ఇప్పుడు 'భలేభలే' అంటూ తిరిగి వస్తున్నారు. విశాఖకు గూగుల్ సంస్థ లక్ష కోట్ల పెట్టుబడితో వస్తోంది. ఇదే మా ప్రభుత్వంపై ఉన్న నమ్మకం" అని అన్నారు.గత పాలకులు పీపీఏలు రద్దు చేసి, విద్యుత్ వాడకుండానే రూ.9 వేల కోట్లు చెల్లించారని, ఆ డబ్బు ఉండి ఉంటే ఎన్నో ప్రాజెక్టులు పూర్తయ్యేవని ఆవేదన వ్యక్తం చేశారు. ధ్వంసమైన ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం ఏ పాలసీ తెచ్చినా దేశంలో మొదట అమలు చేసేది ఏపీనే అని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పూర్తి సహకారం అందిస్తుండగా, మంత్రి లోకేశ్ పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తున్నారని ప్రశంసించారు

సంపద సృష్టి.. ప్రజల భాగస్వామ్యం

రాష్ట్రంలో సంపద సృష్టించి, అందులో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఆలోచనలే ఇప్పుడు ఆస్తి. లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రైతులు కూడా ఎఫ్‌పీఓలు ఏర్పాటు చేసుకుని పారిశ్రామికవేత్తలుగా మారాలి," అని పిలుపునిచ్చారు. ఎంఎస్ఎంఈల ద్వారానే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించామన్నారు. రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ సంస్థ లక్ష కోట్ల పెట్టుబడితో రిఫైనరీ ఏర్పాటు చేస్తోందని, పోర్టులను అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ హబ్‌గా మారుస్తామని తెలిపారు. 15 శాతం వృద్ధి రేటు సాధించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు

వెనుకబడిన ప్రాంతాలకు పెద్దపీట

వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిశ్రమలు, సాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. "2026 నాటికి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు నీళ్లిస్తాం. కనిగిరి ఇకపై కనకపట్నం అవుతుంది. కరవు పీడిత ప్రాంతాలైన కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాలకు గోదావరి జలాలను కూడా తీసుకొస్తాం. 2019లో మేం అధికారంలోకి రాకపోవడం వల్లే ఈ ప్రాజెక్టు ఆలస్యమైంది," అని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు ఇలాంటి కష్టాలు రాకుండా చూస్తామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్

ఈ సందర్భంగా మంత్రిని కలిసేందుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ప్రజలు, టీడీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ మంత్రి లోకేశ్ ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను ఓపికగా విని, వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలను వివరిస్తూ ప్రజలు, కార్యకర్తలు అందించిన వినతిపత్రాలను ఆయన స్వీకరించారు. కొన్ని కీలకమైన సమస్యలపై లోకేశ్ అక్కడికక్కడే స్పందించి, వాటి పరిష్కారం కోసం తన సిబ్బందికి, సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను వీలైనంత వేగంగా పరిష్కరించి, వారికి అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అందిన ప్రతి విజ్ఞప్తిని పరిశీలించి, న్యాయమైన పరిష్కారం అందిస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. మంత్రి నుంచి హామీ లభించడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# కర్నూలుకు అతిపెద్ద బేవరేజెస్ ప్లాంట్..

మెక్సికో తర్వాత రెండో ప్లాంట్ కర్నూలుకు వచ్చిందని చెప్పుకొచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద రెండో ప్రాజెక్ట్ కర్నూలులో నెలకొల్పుతున్నారని తెలిపారు.మూడు వేల కోట్లతో రిలయన్స్ కర్నూలులో పెట్టుబడులు పెడుతోందని... దాదాపు ఐదు వేల మందికి ఉపాధి లభించనుందని వెల్లడించారు.కూటమి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాన్ని అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ప్లాంట్‌ను అనుకున్న సమయానికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్లాంట్ రావడం వల్ల స్థానిక యువతకు భారీగా ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఎయిర్ పోర్ట్‌లో శిక్షణా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఎర్రకోట పేలుళ్ల సూత్రధారులను వదిలిపెట్టం

## భూటాన్ నుంచి మోదీ హెచ్చరిక

ప్రస్తుతం రెండు రోజుల పర్యటన నిమిత్తం భూటాన్‌లో ఉన్న ప్రధాని మోదీ... థింపూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఈ పేలుళ్ల వెనుక ఉన్న కుట్రను మన దర్యాప్తు సంస్థలు ఛేదిస్తాయి. సూత్రధారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. బాధ్యులైన ప్రతి ఒక్కరినీ న్యాయస్థానం ముందు నిలబెడతాం" అని మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, ఎంతో భారమైన హృదయంతో ఇక్కడికి వచ్చానని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. "నిన్న సాయంత్రం జరిగిన ఈ భయానక ఘటన అందరినీ విషాదంలోకి నెట్టింది. బాధిత కుటుంబాల దుఃఖాన్ని నేను అర్థం చేసుకోగలను. ఈ కష్ట సమయంలో యావత్ దేశం వారికి అండగా నిలుస్తుంది" అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న అన్ని ఏజెన్సీలతో తాను రాత్రంతా టచ్‌లోనే ఉన్నానని ప్రధాని వెల్లడించారు.

# సీఎంను కలిసిన కేంద్ర బృందం..

రాష్ట్రంలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటించి నష్టాన్ని అంచనా వేసింది. కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వేర్వేరు ప్రాంతాలను సందర్శించింది.రూ.5,267 కోట్ల మేర తుఫాను నష్టం వాటిల్లినట్టు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఓ మధ్యంతర నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. తక్షణ సాయంగా రూ.2,622 కోట్లను మంజూరు చేయాలని కేంద్రాన్ని సర్కార్ కోరింది.రాష్ట్ర వ్యాప్తంగా 443 మండలాల్లోని 3,109 గ్రామాలు మొంథా తుఫాను కారణంగా ప్రభావితం అయ్యాయని కూటమి ప్రభుత్వం పేర్కొంది. దాదాపు 10 లక్షల మంది తుఫాను, భారీ వర్షాలకు ప్రభావితం అయ్యారని నివేదికలో వెల్లడించింది. 9960 ఇళ్లు నీట మునిగాయని, 1.11 లక్షల కుటుంబాలు నిరాశ్రయులయ్యారని సర్కార్ పేర్కొంది. తుఫానుతో పాటు భారీ వర్షం కారణంగా 4566 ఇళ్లు దెబ్బతిన్నాయని స్పష్టం చేసింది. దాదాపు 1.61 లక్షల హెక్టార్లలో పంట దెబ్బతిందని.. 3.27 లక్షల మంది రైతులు నష్టపోయారని కేంద్రానికి నివేదించింది. వ్యవసాయ పంటలతో పాటు ఆక్వా, పశు సంవర్ధకం, చేనేత రంగం కూడా తీవ్రంగా నష్టపోయినట్టు వెల్లడించింది.

# నాయుడుపేటలో

# దేశంలోనే అతి పెద్ద పీసీబీ తయారీ యూనిట్ వస్తోంది: మంత్రి నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పెట్టుబడి తరలివస్తోంది. దేశంలోనే అతిపెద్ద మల్టీ-లేయర్ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ (పీసీబీ) తయారీ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ సిర్మా ఎస్‌జీఎస్ టెక్నాలజీస్ ముందుకొచ్చింది. తిరుపతి జిల్లా నాయుడుపేట సమీపంలో రూ.1,595 కోట్ల పెట్టుబడితో ఈ ప్లాంట్‌ను నెలకొల్పనున్నట్లు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ పరిశ్రమ ద్వారా 2,170 మంది యువతకు ఉన్నత నైపుణ్యం కలిగిన ఉద్యోగాలు లభిస్తాయని ఆయన తెలిపారు. ఈ పెట్టుబడి కేవలం ఒక పరిశ్రమ ఏర్పాటు మాత్రమే కాదని, రాష్ట్ర ప్రజల సామర్థ్యంపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని ఆచరణలో చూపిస్తున్నామని తెలిపారు. పరిశ్రమలు వేగంగా కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా భూమి, నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను ముందే సిద్ధం చేసి, తక్షణమే అందించే పరిష్కారాలను అందిస్తున్నామని వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కంటే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే ఏపీని ప్రత్యేకంగా నిలుపుతోందని మంత్రి అన్నారు. ఈ విషయాన్ని సిర్మా ఎస్‌జీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ జేఎస్ గుజ్రాల్ మాటలు బలపరుస్తున్నాయని చెప్పారు. "మాకు వేగం అవసరం, అందుకే ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్నాం" అని గుజ్రాల్ అన్నట్లు లోకేశ్ ఉటంకించారు. నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యత, ఓడరేవులకు సమీపంలో ఉండటం వంటి అనుకూలతల వల్ల అత్యాధునిక తయారీ రంగ సంస్థలకు ఏపీ మొదటి ఎంపికగా మారిందని అభిప్రాయపడ్డారు. భారత్ ఏటా సుమారు 70 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటోందని, ఈ కొత్త ప్లాంట్ ఏర్పాటుతో ఆ దిగుమతుల భారాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని లోకేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడి రాష్ట్రంలో బలమైన ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తుందని, ఇది రాష్ట్రానికి, ప్రజలకు గర్వకారణమైన మైలురాయి అని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

# అన్ని జిల్లాల సమాన అభివృద్ధికి కృషి: మంత్రి నారాయణ

అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రాలేదని.. ఇక్కడ ఉన్న పారిశ్రామికవేత్తలు కూడా ఇతర రాష్ట్రాలకు తరలిపోయారని అన్నారు.

పెట్టుబడిదారులు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సరిగా ఉందో లేదో ముందుగా చూసుకుంటారని తెలిపారు. గత ఐదేళ్లలో ఏపీలో అరాచక పాలన ఉందని విదేశీ పెట్టుబడిదారులు చెప్పారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాల కల్పన కోసం ముందుకెళ్తున్నామని అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కూడా పెట్టుబడుల కోసం విదేశాలకు వెళ్లి వచ్చారని తెలిపారు. రాష్ట్రంలో 10 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 7.5 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేలా పారిశ్రామిక వేత్తలతో ఒప్పందాలు జరుగనున్నాయన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు పరిశ్రమలు ఎంతో కీలకమని పేర్కొన్నారు.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బదులు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో సీఎం ముందుకెళ్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. పరిశ్రమలకు అనుకూలంగా ఉండేలా పాలసీలు తీసుకొచ్చి సబ్సిడీలు కూడా ఇస్తున్నామన్నారు. కాకినాడ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని.. కాకినాడ పోర్టు అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే కొండబాబు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

# విమానాశ్రయంలో ఫ్లైట్ ట్రైనింగ్

ఈ సందర్భంగా ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలో ఘనంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, సహకారం, మార్కెటింగ్, పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ ఆదిత్య, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, కర్నూలు విమానాశ్రయంలో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ స్థాపనతో రాష్ట్ర విమానయాన రంగం కొత్త దిశగా పయనిస్తోందన్నారు. యువతకు పైలట్ శిక్షణా అవకాశాలు లభిస్తాయని, అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. పార్లమెంట్ సభ్యుడు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు కర్నూలు ప్రాంతాన్ని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేస్తుందన్నారు.ఏపీ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ, రాష్ట్రంలో విమానయాన మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ, ఎఫ్‌టిఓ ప్రారంభంతో స్థానిక యువతకు కొత్త అవకాశాలు సృష్టించబడతాయని, కర్నూలు ప్రాంత అభివృద్ధికి ఇది మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు.కా

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి - ఎస్పీ పరితోష్ పంకజ్



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 11నవంబర్: సంగారెడ్డి: జిల్లా పోలీసు అధికారి శ్రీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ గారు ప్రజలకు పిలుపునిస్తూజరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 15వ తేదీ వరకు జరిగే లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చుకునే అవకాశం ఉన్న అన్ని కేసుల్లో కక్షిదారులు ముందుకు రావాలని ఆయన అన్నారు.'రాజీ మార్గమే రాజమార్గం' అని ఎస్పీ గారు పేర్కొంటూ, క్షణికావేశంలో జరిగిన తగాదాలను సరిదిద్దుకోవడానికి లోక్ అదాలత్ ఒక మంచి అవకాశం అని తెలిపారు. అనవసర గొడవలకు పాల్పడి జీవితాలను ఇబ్బందుల్లోకి నెట్టుకోవద్దని హెచ్చరించారు.జిల్లాలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న, రాజీకి వీలున్న కేసుల్లో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీపడేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఆయన సూచించారు.రాజీ పడదగిన కేసులుగా క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబ వివాదాలు, వైవాహిక సమస్యలు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు మొదలైనవి పేర్కొన్నారు.అలాగే సైబర్ నేరాల విషయంలో బాధితులు కోల్పోయిన డబ్బులు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ?25 వేల రూపాయల లోపు నష్టం జరిగిన కేసుల్లో ఎఫ్ఐఆర్ లేకుండానే రీఫండ్ ప్రక్రియను లోక్ అదాలత్ ద్వారా పూర్తి చేసుకోవచ్చని తెలిపారు.జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కావాలంటే ప్రతి స్థాయి పోలీసులు బాధ్యతతో వ్యవహరించాలని, ప్రజల్లో అవగాహన కల్పించి సత్వర పరిష్కారానికి దోహదపడాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

# కోదాడలో ముమ్మరంగా పోలీసుల తనిఖీలు






ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల సంఘటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కోదాడలో జిల్లా పోలీసు భద్రత విభాగం ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు డాగ్ స్క్వాడ్ బాంబు స్టాండ్ సిబ్బంది స్పెషల్ పార్టీ పోలీసులు బస్టాండ్ కూరగాయల మార్కెట్ షాపింగ్ మాల్స్ వద్ద తనిఖీలు చేపట్టారు బస్సులు నిలిపే ప్రాంగణాల్లో ప్రయాణికుల లగేజీలు అనిత వ్యక్తులను క్షుణ్ణంగా పరిశీలించారు

# గిరిజనులకు ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో రిజర్వేషన్ కల్పించాలి

## గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్ డిమాండ్





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 11నవంబర్: సంగారెడ్డి: పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గిరిజనులకు ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో రిజర్వేషన్ కల్పించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం సంగారెడ్డిలో జరిగిన సమావేశంలో మాట్లాడిన ఆయనుభారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రంలోని గిరిజన జనాభా దామాష ఆధారంగా రిజర్వేషన్లు, బడ్జెట్, ఇతర సౌకర్యాలు లభించాలన్నారు.జైపాల్ నాయక్ మాట్లాడుతూ, "2014కి ముందు సమైక్యాంధ్రప్రదేశ్‌లో గిరిజనులకు 6 శాతం రిజర్వేషన్ ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పెరిగిన గిరిజన జనాభాను పరిగణనలోకి తీసుకుని 10 శాతం రిజర్వేషన్‌కి అవకాశం ఉంది. కానీ ప్రస్తుతానికి రాష్ట్రంలోని కేవలం మూడు ఏజెన్సీ జిల్లాల్లోని గిరిజనులకే అసెంబ్లీలో 12, పార్లమెంటులో 2 స్థానాలు కేటాయించడం అన్యాయం" అని అన్నారు.రాష్ట్ర గిరిజన జనాభాలో సుమారు 70 శాతం మంది మైదాన ప్రాంత గిరిజనులు ఉన్నప్పటికీ, వారికి చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకపోవడం విచారకరమని ఆయన అభిప్రాయపడ్డారు. మహబూబ్‌నగర్, మెదక్, రంగారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్, నల్లగొండ, హైదరాబాద్ వంటి మైదాన ప్రాంత జిల్లాల గిరిజనులకు కూడా అసెంబ్లీ, పార్లమెంట్‌లో స్థానాలు కేటాయించాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం నాయకులు రామావత్ కిషన్ నాయక్, భీమ్లా నాయక్, ఖిమ్‌లాల్ నాయక్, ఖోలా పాండ్య, మల్లికార్జున్, మోత్య నాయక్, భజనకారి సుభాష్ నాయక్, గోమ్య నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చాకిరాల బ్రిడ్జి రోడ్డు అత్యంత ప్రమాదకరం: వెంటనే మరమ్మతులు చేపట్టాలి -

## అధికారులకు బిజెపి నాయకుల వినతి



నడిగూడెం/చాకిరాల: నడిగూడెం మండలం చాకిరాల గ్రామానికి వెళ్లే బ్రిడ్జి రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతల కారణంగా ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు స్కూల్ బస్సులు, ఆటోలలో ప్రయాణించేవారికి, ద్విచక్ర వాహనదారులకు అత్యంత ప్రమాదకరంగా మారడంతో, ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.ప్రజల ఈ సమస్యపై నడిగూడెం మండల బీజేపీ నాయకులు వెంటనే స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, రోడ్డుకు మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, రోడ్డు అధ్వాన్నంగా ఉండటం వల్ల నిత్యం రాకపోకలు సాగించే వేలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇది ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తుందని తెలిపారు. వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజల భయాన్ని తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల బీజేపీ అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్, మండల కార్యదర్శి మొగలగాని వీరన్న గౌడ్, మాజీ ఉపసర్పంచ్ చిత్తలూరు రవి, పొడుచెట్టి బాలకృష్ణ, వరుకుప్పల కళింగరావు, గడ్డమీది ఎల్లయ్య, మొగలిగాని నాగేశ్వరరావు, పోదు చెట్టి నాగరాజు, చేకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి బీసీ జే ఏ సి ఆధ్వర్యంలో 42 % శాతం రిజర్వేషన్ సాధనకై ధర్మ దీక్ష




సందేశం టైమ్స్:నారాయణఖేడ్ ఇంచార్జి నవంబర్ 11: బిసి లకు రాజకీయ విద్య ఉద్యోగ రంగాల్లో ల్లో 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని, 42% శాతం బీసీ రిజర్వేషన్ లను 9 వ షెడ్యూల్ లో చేర్చాలి,తెలంగాణా అసెంబ్లీ ఆమోదం తెలిపిన 42% శాతం బి సి రిజర్వేషన్ ల బిల్లు ను వెంటనే ఆమోదం తెలుపలని, 42% శాతం బి సి రిజర్వేషన్ లను చట్ట బద్ధత కల్పించాలని కోరుతూ బీసీ జే ఎ సి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగ సంగారెడ్డి జిల్లాబీసీ జే ఏ సి చైర్మన్ ప్రభు గౌడ్ ఆధ్వర్యంలో ధర్మ దీక్ష నిర్వహించడం జరిగింది ఇట్టి దీక్ష కార్యక్రమనికి బీసీ బహుజన సంఘాలు మద్దతు ప్రకటించి దీక్ష లో పాల్గొన్నాయి. ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్న టీపీ జే ఏ సి నాయకులు బీసీ జే ఏ సి ముఖ్య సలహాదారుల వై అశోక్ కుమార్ కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ లను 9 వ షెడ్యూల్ లో చేర్చి చట్ట బద్ధత కల్పించాలని అన్నారు.ఇట్టి దీక్ష కు మద్దతు ప్రకటించిన బహుజన సంఘాల నాయకులు అనంతయ్య జి మల్లయ్య లు మాట్లాడుతూ బి సి ల ఐక్య పోరాటం ద్వారా రిజర్వేషన్ లను సాదించాలి అని బీసీ ల న్యాయ మై న డిమాండ్ ల కొరకు మా సంపూర్ణ మద్దత్తు ఉంటుంది అని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో బీసీ జే ఏ సి వర్కింగ్ చైర్మన్ గోకుల్ కృష్ణ, వైస్ చైర్మన్ శ్రీధర్ మహేంద్ర కన్వీనర్ లు కుమ్మరి సాయిలు, మల్లికార్జున్ పాటిల్, కోప్పేరా వెంకట హరి హోర కిషన్ మీడియా ప్రతినిధి మహేష్ కుమార్ , కో కన్వీనర్ లు మానస, మంగమ్మ, శృతి, వీరమని, శ్యామల నిర్మల, మంజుల, న్యాయవాది డి. నారాయణ,సురేందర్, సుదర్శన్ గౌడ్ సుధాకర్, కొండల్, వివిధ బీసీ కుల సంఘాల నాయకులు వడ్డే లింగయ్య, రాందాస్, అంబదాస్ తాంద్ర రాజు, సుమన్, బిక్షపతి,జై పాల్, దత్తత్రి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

## - మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ పి. జివేందర్



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 11నవంబర్: సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం జోగిపేట లోమంగళవారం విద్యార్థులంతా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితాన్ని మార్గదర్శకంగా తీసుకోవాలని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర( 1 ) కళాశాలలో భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవము సందర్భంగా మాట్లాడుతూ...మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర సమరయోధులలో ముందువరుసలో నిలిచి, దేశ స్వాతంత్రం కోసం ప్రాణం పణంగా పెట్టారని పేర్కొన్నారు. ఆయన జయంతిని మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా కూడా జరుపుకుంటామని తెలిపారు. స్వాతంత్రం అనంతరం భారత తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని చెప్పారు. విద్య కొద్దిమందికి మాత్రమే అందుబాటులో ఉన్న కాలంలో, మౌలానా ఆజాద్ దేశంలో విద్యా వ్యాప్తి, సమాన అవకాశాల కోసం నిరంతర కృషి చేశారని ప్రిన్సిపాల్ జివేందర్ వివరించారు. మైనార్టీ వర్గాల ఉన్నతికి, సమాజ సమగ్రాభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. విద్యార్థులు ఆయన గొప్పతనాన్ని తెలుసుకొని ఆదర్శంగా తీసుకోవాలని, ముఖ్యంగా బాలలు విద్యను మధ్యలో ఆపివేయకుండా, మంచి ఉద్యోగాలను సాధించి సమసమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. రాజ్యాంగం మహిళలకు అనేక హక్కులు కల్పించిందని, వాటిపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు బాలుర విద్యాభివృద్ధికి విస్తృత ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని కాలేజ్ ప్రిన్సిపల్ తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, తొలి విద్యాశాఖ మంత్రి అయిన ఆయన జీవితకాలం ప్రతి ఒక్కరికి విద్య అనే లక్ష్య సాధనకు కృషి చేశారని తెలిపారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం ఉద్యోగ నిర్వహణలో ప్రతిభ కనబరచాలి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవిత చరిత్రపై ఉపన్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది మరియు టీచింగ్ నాన్ టీచింగ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇదిగో మీ అందించిన సమాచారం ఆధారంగా ఈనాడు పత్రిక శైలిలో ఎడిట్ చేసిన వార్తా కథనం

## బీమా సదుపాయం ప్రతి ఒక్కరికీ భరోసా: ఆర్బీఐ కౌన్సిలర్ మురళీకృష్ణ




చౌటకూర్, నవంబర్ 11: ప్రతి ఒక్కరూ బీమా సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్బీఐ అందోల్ డివిజన్ కౌన్సిలర్ మురళీకృష్ణ సూచించారు. మంగళవారం చౌటకూర్ గ్రామంలో ఆర్బీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మురళీకృష్ణ మాట్లాడుతూ"బీమా సదుపాయం ద్వారా ప్రతి కుటుంబం ఆర్థిక భద్రత పొందుతుంది. అనుకోని పరిస్థితుల్లో కుటుంబ సభ్యులకు ఇది ఒక భరోసాగా నిలుస్తుంది" అని అన్నారు. గ్రామీణ ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు ఆర్బీఐ తరచుగా ఈ తరహా కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక నైపుణ్యత పెంపొందించడమే లక్ష్యంగా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపడతామని ఆయన చెప్పారు. మీకు కావాలంటే దీన్ని ఈనాడు పేజీ స్టైల్‌లో (శీర్షిక ం ఉపశీర్షిక ం ముఖ్యాంశాలు బుల్లెట్ల రూపంలో) ఫార్మాట్ చేసి ఇస్తాను. ఆ విధంగా కావాలా జెమిని?

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో





అనంతగిరి నవంబర్ (సందేశం టైమ్స్) 11 :మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపీడీవో హరి సింగ్ మంగళవారం సందర్శించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం,ఇతర సరుకుల నాణ్యతను,విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యతతో కూడిన వంటలు చేసి పెట్టాలని వంట మనుషులకు,ఉపాధ్యాయులకు సూచించారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు,సరుకులు,కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. నాసిరకమైన బియ్యం,ఇతర ఆహార పదార్థాలు,కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు .అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని పాఠశాల వసతులపై ఆరా తీశారు. ఆయన వెంట హెచ్ఎం సలీమా,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయులు ఉన్నారు.

# భయపెడుతున్న వీధి కుక్కలు..

## నెల రోజుల్లో 758 కేసులు

**- కూకట్‌పల్లి నియోజకవర్గంలో నెల రోజుల్లో 758 కుక్కకాటు కేసులు**

**- రోడ్లపై తిరగాలంటే భయపడుతున్న ప్రజలు**

**- పిల్లల విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు**

**- నియంత్రణ చర్యలు చేపట్టని అధికారులు**



కూకట్‌పల్లి(హైదరాబాద్)నవంబరు11 (సందేశం టైమ్స్): కూకట్‌పల్లి నియోజకవర్గంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. పలు కాలనీల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రాత్రి, పగలు అన్న తేడా లేకుండా స్థానికులను వెంటాడి కరుస్తున్నాయి. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పీహెచ్‌సీల్లో గత నెల రోజుల్లో 758 మందికి కుక్కకాటు ఇంజక్షన్‌లు ఇచ్చారు. ప్రతిరోజూ 20కి పైగా కుక్కకాటు బాధితులు ఒక్క బాలానగర్ పీహెచ్‌సీ పరిధిలోనే ఉంటే మిగతా చోట్ల పరిస్థితి ఎలా ఉందో లెక్కలు చూస్తే అర్థమవుతుంది.

కార్మికులపై దాడి..

కూకట్‌పల్లి, బాలానగర్, మూసాపేటతో పాటు పలు డివిజన్‌లలో నిత్యం ఎక్కడో ఓ చోట ప్రజలు కుక్కకాటుకు గురవుతున్నారు. కుక్కల నియంత్రణ అధికారులు కుక్కలను పట్టుకుని స్టెరిలైజేషన్ చేసి తిరిగి వాటిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారో అక్కడే వదిలివేస్తున్నారు. దీంతో పరిస్థితిలో ఎలాంటి మార్పు ఉండటం లేదు. బాలానగర్‌లో ఆదివారం ఉదయం రోజులాగే పారిశుధ్య పనిచేస్తున్న సమయంలో మానసికంగా బాగాలేని వీధి కుక్క ఒక్కసారిగా కార్మికులపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. గాయానికి కారణమైన కుక్కను కుక్కల నియంత్రణ అధికారులు అదేరోజు సాయంత్రం పట్టుకున్నారు. కార్మికులకు యాంటీ రేబీస్ ఇంజక్షన్ ఇచ్చారు.

%చిన్నపిల్లల పరిస్థితిపై ఆందోళన..

రోడ్లపై వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా వీధి కుక్కలు దగ్గరకు వచ్చి దాడులు చేస్తున్నాయి. పెద్దలు కుక్కల దాడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తారు. అయినప్పటికీ ఒక్కోసారి కుక్కకాటు నుంచి తప్పించుకోలేదు. మరి చిన్నపిల్లల పరిస్థితి ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

%సుప్రీంకోర్టు ఆదేశాలు ఇలా..

వీధి కుక్కల దాడుల విషయంలో ఇటీవలే సుప్రీంకోర్టు పలు ఆదేశాలు జారీ చేసింది. జనాలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలలో వీధి కుక్కలను నియంత్రించాలని అధికారులకు పలు సూచనలు చేసింది. ఈ విషయమై కూకట్‌పల్లి వెటర్నరీ డాక్టర్ దీపాంకర్‌ను వివరణ కోరగా ఇప్పటికే విద్యా సంస్థలు, జిమ్‌లు, ఆస్పత్రులు, బస్టాండ్ తదితర ప్రాంతాలలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు.

కుక్కకాటును నిర్లక్ష్యం చేయొద్దు

కూకట్‌పల్లిలోని పలు పీహెచ్‌సీలలో కుక్కకాటు ఇంజక్షన్‌లు అందుబాటులో లేకపోవడంతో అందరికి ఇక్కడే ఇంజక్షన్‌లు ఇస్తున్నాం. అక్టోబరు మాసంలో 758 మందికి ఇంజక్షన్‌లు ఇచ్చాం. నవంబరులో 7వ తేదీ వరకు 194 ఇంజక్షన్‌లు ఇచ్చాం. కుక్కకాటును ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దు. వెంటనే సమీపంలోని ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించుకుని టీకా వేయించుకోవాలి. 3, 7, 28 రోజుల్లో టీకాలు తప్పకుండా తీసుకోవాలి.

# రబీ బోనస్ మాటేమిటి?

**- సన్న వరి బోనస్ బకాయిలు రూ. 62.6 కోట్లు**

**- ఇప్పటికైనా ఇవ్వాలని రైతుల డిమాండ్**



కరీంనగర్, నవంబరు11 (సందేశం టైమ్స్) : జిల్లాలో ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోళ్లు ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్నాయి. సన్నవరి ధాన్యానికి సంబంధించిన బోనస్ డబ్బులు క్వింటాల్‌కు ఐదు వందల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయి. ఖరీఫ్ బోనస్ డబ్బులు జమ అవుతున్నా రబీ సన్న ధాన్యం బోనస్ సంగతేంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. రబీ బోనస్ చెల్లింపు విషయంలో మాత్రం ప్రభుత్వం ఏ ప్రకటన చేయలేదు. దీంతో ఆ బోనస్ బకాయిలు వస్తాయా లేవా అని రైతులు సందిగ్ధంలో పడిపోతున్నారు.

ఫ రైతుల ఖాతాల్లో జమ అవుతున్న ఖరీఫ్ బోనస్

ఖరీఫ్‌లో 2,76,879 ఎకరాల్లో వరి సాగు జరుగగా సుమారు ఆరు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. విత్తన వరి పంట, రైతులు సొంత అవసరాలకు వినియోగించుకునే ధాన్యం, ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించే ధాన్యం పోనూ సుమారు 3,01,880 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు విక్రయానికి తీసుకవస్తారని పౌరసరఫరాలశాఖ అంచనా వేసింది. ఇందులో 1,68,025 మెట్రిక్ టన్నులు దొడ్డు రకాలు, 1,33,855 సన్న వరి రకం కొనుగోలు కేంద్రాలకు వస్తాయని అంచనా వేశారు. ఈ ధాన్యం కొనుగోలు కోసం జిల్లావ్యాప్తంగా 325 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా ఇప్పటికే 264 కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకు 6,542 మంది రైతుల నుంచి 44,891 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. ఈ ధాన్యం విలువ 107.24 కోట్లు కాగా 34.28 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమచేశారు. వీటిలో 18,898 మెట్రిక్ టన్నులు సన్న రకం ధాన్యం ఉంది. వీటికి క్వింటాల్‌కు రూ.500 చొప్పున 9.45 కోట్ల రూపాయలు బోనస్ రైతులకు వస్తుంది. ఇప్పటికే 20 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. ఖరీఫ్‌లో పండించిన సన్న వరి ధాన్యానికి బోనస్ చెల్లించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో ఇక వెంటవెంటనే ఆ డబ్బు ఖాతాల్లో జమవుతుందని రైతులు భావిస్తున్నారు.

# నల్లా పన్నుల్లో గందరగోళం..కరీం'నగరం'లో గాడి తప్పిన విభాగం



నవంబరు11 (సందేశం టైమ్స్) : కరీంనగర పాలక సంస్థలో నల్లా కనెక్షన్ల విభాగం గాడి తప్పింది. అధికారుల నిర్లక్ష్యంతో నల్లా పన్నుల వివరాలలో గందరగోళం నెలకొన్నది. బిల్లు చెల్లించినా ఆన్‌లైన్‌లో చూపకపోవడం, ఒకరిపై ఒక కనెక్షన్ ఉంటే రెండు, మూడు చూపించడం, యాజమానుల పేర్లు తప్పుల తడకగా ఉండడంతో నగరవాసులు ఇబ్బంది పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే సరిదిద్దాలని డిమాండ్ చేస్తున్నారు. %కరీంనగర్ కార్పొరేషన్, నగరపాలక పరిధిలో సుమారు 70 వేలకు పైగా నల్లా కనెక్షన్లు ఉన్నాయి. వీటిల్లో అత్యధికంగా ఆన్‌లైన్‌లో నమోదయ్యాయి. అయితే నమోదు సమయంలోనే ఇంజినీరింగ్ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించారని, అప్పుడే అనేక తప్పులు దొర్లాయని తెలుస్తున్నది. చాలా మంది ఎప్పటికప్పుడు నల్లా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ ఆన్‌లైన్‌లో సరిగ్గా నమోదు చేయకపోవడంతో బకాయి ఉన్నట్టే చూపుతున్నదని తెలుస్తున్నది. నగరానికి చెందిన ఓ ఇంటి యజమాని 2021 వరకు నల్లా బిల్లు చెల్లించినట్లు రసీదు చూపిస్తుండగా, 2015 నుంచి చెల్లించలేదంటూ ఇటీవల ఇంజినీరింగ్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అలాగే మరో యజమానికి ఆ ఇంటి యజమాని పేరు, ఇతర అన్ని వివరాలను తప్పుగా పేర్కొంటూ నోటీసులు అందించారు. అలాగే ఓ ఇంటిలో ప్రస్తుతానికి ఒకే నల్లా కనెక్షన్ ఉన్నా రెండు నల్లాలు ఉన్నట్టు పేర్కొంటూ రెండింటికీ సంబంధించిన బకాయిలు చెల్లించాలని నోటీసులు ఇచ్చారు. వీటిపై పూర్తి వివరాలను అధికారుల దృష్టికి తీసుకొచ్చినా.. సరైన సమాధానం ఇవ్వకుండా దాటవేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా పన్నులు చెల్లించినట్టు ఉన్న రసీదుల ఆధారంగా ఆన్‌లైన్ చేసేందుకు ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

(Sandesham Times) TG TEL/25/A0348"Title: Sandesham Times"Address: 3-82, Ananthagiri, Singavaram, Suryapet, Telangana – 508 206"Email:sandeshamtimes@gmail.com | Website: https://sandeshamtimes.com. Publisher & Printer: Amrutha Venkat Media Publication Private Limited,"3-82, Singaram, Ananthagiri Mandal, Suryapet District, Telangana – 508206" Phone: 9052045435."Printed at: Sunday Printing Press,"3-4297, Saraswathi Complex, SVN Colony, Guntur, Andhra Pradesh – 522 006